జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# కావలెను

ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట

**పెద్దపల్లి జిల్లా :** జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్

**జగిత్యాల జిల్లా :** గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

ప్రజాజ్యోతి
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 29-10-2025


- ఏజెన్సీ ప్రాంతాల్లో వేధిస్తున్న సిగ్నల్స్ సమస్యలు
- స్లాట్ బుకింగ్ కోసం తప్పని ఇబ్బందులు

# పత్తి రైతుకు 'కపాస్' కష్టాలు




కరీంనగర్ బ్యూరో, అక్టోబరు 28 :

పత్తి అమ్మకాల కోసం కేంద్రప్రభుత్వం కొత్తగా తెచ్చిన కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన రైతులకు ఇబ్బందికరంగా తయారైంది. కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 3.50 లక్షల ఎకరాలకుపైగా పత్తి సాగువుతుంది. చేతికొచ్చిన పంటను మార్కెట్లో విక్రయించుకోవాలంటే ముందుగా రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి. ఇందులో రైతు పేరు, ఊరు, సర్వే నంబరు, సాగుచేసిన పంటల విస్తీర్ణం తప్పనిసరి నమోదు చేయాల్సి ఉంటుంది. తేమ 12 శాతం దాటితే సీసీఐ అసలు కొనుగోలు చేయదు. తేమ శాతమే ప్రతిబంధకంగా మారుతుందనుకుంటే ఈ ఏడాది కొత్తగా కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలనే నిబంధన రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ఇలాంటి నిబంధనలు విధించడంతో రైతులు నష్టపోయే అవకాశం ఉందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. వ్యవసాయ అధికారులు కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా యాప్‌పై సరైన అవగాహన కలగడంలేదని రైతులు పేర్కొంటున్నారు. మారుమూల ప్రాంతాల్లో అనేక మంది నిరక్షరాస్యులైన రైతుల వద్ద స్మార్ట్ ఫోన్‌లు కూడా లేకపోవడంతో స్లాట్ బుకింగ్ రైతులకు మరింత ఇబ్బందికరంగా మారే అవకాశాలు ఉన్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లావ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు కపాస్ కిసాన్ యాప్‌పై సరైన అవగాహనలేక అనేక మంది రైతులు స్లాట్ బుకింగ్ చేయలేక పత్తి విక్రయించలేని పరిస్థితి నెలకొందని కొత్తగా ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# కురిక్యాలలో ఉద్రిక్తత...

- పాఠశాల ఆవరణలోకి ప్రవేశించేందుకు బీజేపీ నాయకుల యత్నం
- కురిక్యాల జెడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలుపై సస్పెన్షన్ వేటు
- నిందితుడు ఎండి యాకుబ్ పాషా అరెస్ట్
- రిమాండ్‌కు తరలించిన పోలీసులు

కరీంనగర్ బ్యూరో,అక్టోబర్ 28( ప్రజాజ్యోతి):

గంగాధర కురిక్యాల పాఠశాలలో జరిగిన లైంగిక వేధింపుల ఘటనపైప్రభుత్వపరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి.మంగళవారం గంగాధర శాఖ బీజేపీ నాయకులు పాఠశాల ఆవరణలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా, వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు పాఠశాల గేట్ ముందు బైఠాయించి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గంగాధర ఎక్స్ రోడ్ వద్ద స్థానిక నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. బాధిత బాలికలకు న్యాయం జరగాలని, పాఠశాలప్రధానోపాధ్యాయురాలిని, సంబంధిత ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్

మిగతా 3లో...

## శివాలయ కమిటీ చేర్మెన్ గా మేడి అంజయ్య



**తిమ్మాపూర్ అక్టోబర్ 28 ( ప్రజా జ్యోతి ):**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలోని శివాలయముకు మంగళవారం కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు జేజేల సంపత్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా బ్లాక్ అధ్యక్షులు సుదగోని లక్ష్మి నారాయణ గౌడ్,కార్యకర్తలు గ్రామంలోని పురాతన శివాలయముకు నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.చేర్మెన్ గా మేడి అంజయ్య,డైరెక్టర్ లు రావుల శ్రీనివాస్ గౌడ్,సానగొండ నర్సింహా స్వామి,మారకొండ వెంకటేశ్వర్లు,దుర్గం మధునయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయి, ఉపాధ్యక్షలు నాంపల్లి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సానగొండ సంపత్, బీసీ సెల్ అధ్యక్షులు సుదగోని పరశురాములు గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జాఫర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోదర చరణ్ కుమార్,కిసాన్ సెల్ అధ్యక్షులు తాళ్లపల్లి కొమురయ్య,నాయకులు బుర్ర కనుకయ్య గౌడ్,మాజీ అధ్యక్షులు పార్నంది దుర్గయ్య, కొయ్యేడ సమ్మయ్య గౌడ్,గుంటి అయ్యోధ్య,గుంటి శ్రీనివాస్,రావుల కృష్ణ గౌడ్,తాళ్లపల్లి కిరణ్ గౌడ్,బూడిద శ్రీనివాస్,కొయ్యేడ తిరుపతి గౌడ్,అశోద రాజమల్లు,శివాలయ నూతన కమిటీని శాలువాలతో సన్మానించారు .ఈ సందర్భంగా ఆలయ చేర్మెన్ మాట్లాడుతూ మాపై బాధ్యత పెట్టినందుకు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,బ్లాక్ అధ్యక్షులు సుదగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల అధ్యక్షులు బండారి రమేష్ గౌడ్, గ్రామశాఖ కు అందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## విధుల్లో మృతి చెందిన పోలీస్ అమరుల సేవలు వెలకట్టలేనివి

**పెద్దపల్లి డిసిపి కరుణాకర్**



**కాల్వ శ్రీరాంపూర్ అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):**
విధుల్లో అసువులు బాసిన పోలీసుల సేవలు వెలకట్టలేనివని. పెద్దపల్లి డిసిపి కరుణాకర్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా. అంబేద్కర్ విగ్రహం నుండి. బేగంపేట్ ఎక్స్ రోడ్ వరకు. మృతులను స్మరిస్తూ. సైకిల్ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ. గోదావరిఖని ఏసిపి రమేష్. సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి. ఎస్ఐలు వెంకటేష్. సనత్ రెడ్డి. మధుకర్. రమేష్. పోలీస్ సిబ్బంది తదితరులు.పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత**

**కోనరావుపేట: అక్టోబర్.28(ప్రజా జ్యోతి):** వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆదేశించారు.మంగళవారం కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలోని ఆయుష్మాన్ఆరోగ్య సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలోఎంఎల్హెచ్పీ ప్రదీప్, ఏఎన్ఎం లు తిరుమల,అశ్విని,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు దొడ్డ బాలాజీ

**ముత్తారం అక్టోబర్, 28 (ప్రజా జ్యోతి):**
మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రాజమల్లు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేసిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు ఈ కార్యక్రమంలో తాండ్ర మల్లేష్ లక్కం ప్రభాకర్ మండల రవీందర్ మూగ రవీందర్. తోడేటి శశి కుమార్ దామ మదన్ నాంసాని సదయ్య ఆకోజ్ అశోక్ బందెల మల్లయ్య చొప్పరి రాజాలు చొప్పరి రోషాలు మారుపాక మధుకర్ బొజ్జ మహేష్ తుమ్మల శ్రీనివాస్ దొంగల కుమార్ యూత్ నాయకులు సాదా స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు బీడీ కార్మికులకు వర్తింపజేయాలి

**బి టేక్ దారులు వినతి పత్రం అందజేత**

**ముస్తాబాద్: అక్టోబర్ 28( ప్రజా జ్యోతి ):**
బీడీ కార్మికులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటాం అని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ముస్తాబాద్ కు చెందిన తెలంగాణ బీడీ టేకేదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో టేకేదారులు... కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి వివేక్ ను హైదరాబాదులోని గోల్కొండ హోటల్లో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా బద్దెపూర్ శ్రీనివాస్ మంత్రికి వినతి పత్రం అందజేశారు,పిఎఫ్ తో సంబంధం లేకుండా బీడీలు చుట్టే కార్మికులందరికీ పెన్షన్ వర్తింపజేయాలని కోరారు, అలాగే 2014 నుంచి ఉన్న పీఎఫ్ ను కటాఫ్ తేదీని ఎత్తివేయాలని కోరడం జరిగిందన్నారు. అర్హులైన బీడీ కార్మికులకు 4000 పెన్షన్ ఇందిరమ్మ ఇండ్లు కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు, ఈ మేరకు మంత్రి వివేక్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ఈ విషయం చర్చించామని డిసెంబర్ ఆఖరు నాటికి ప్రభుత్వం బీడీ కార్మికులకు పింఛన్ పెంచే విషయంలో నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారని బద్దేపూరి శ్రీనివాస్ తెలిపారు, అనంతరం మంత్రిని ఈ సందర్భంగా టేకేదారులు సన్మానించారు ఈ కార్యక్రమంలో తిరునగరి రంగయ్య ,కొంక రాజు, తదితరులు పాల్గొన్నారు.



## బ్రిడ్జి పిల్లర్ తో సహా తవ్వేస్తున్నారు ఆవునుర్ బ్రిడ్జి ని కాపాడండి

**బి బిజెపి మండల అధ్యక్షుడు సొల క్రాంతి**

**ముస్తాబాద్: అక్టోబర్ 28( ప్రజా జ్యోతి:**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఇసుక రవాణా వల్ల టాక్టర్ యజమానుల కూలీలు బ్రిడ్జి కి 100 నుండి 200 మీటర్ల వరకు ఇసుక తియ్యొద్దనే ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. ఈ సందర్భంగా కులిపోయే విధంగా బ్రిడ్జి పిల్లర్ల వద్ద ప్రమాదకరంగా ఇసుకను తోడిస్తున్నారు. మా ఊరి బ్రిడ్జిని కాపాడండి, అని అన్నారు, టాక్టర్లు కండిషలేని మరోవైపు డ్రైవింగ్ లైసెన్స్ డ్రైవర్ బాధ్యత రైతంగా రవాణా ఇష్టం వచ్చినట్టుగా తోడేస్తున్నారు. దీనిపై అధికార యంత్రం దృష్టి పెట్టాలని కోరారు, ఈ సందర్భంగా మండలానికి ప్రధాన రహదారి అయిన ఆవునుర్ బ్రిడ్జి పరిరక్షణకై మంగళవారం నాడు భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ స్థానిక తహశీల్దార్ రామచంద్రమ్ ఫిర్యాదు చేశారు.



## పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా సైకిల్ యాత్ర

**ముత్తారం అక్టోబర్, 28 (ప్రజాజ్యోతి):**
మంగళవారం రోజు పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా డీసీపీ కరుణాకర్ ఏ.సీ.పి మడత రమేష్, మంథని సీఐ రాజు గౌడ్, ముఖ్య అతిథిగా సైకిల్ యాత్రలో పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా ఈ సైకిల్ యాత్ర ఇదిలాపూర్ నుండి మొదలయ్యి రామగిరి పోలీస్ స్టేషన్ వరకు కొనసాగించారు. ఈ సైకిల్ యాత్రలో యువకులు, రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపి మడత రమేష్, డిసిపి కరుణాకర్, సీఐ రాజు గౌడ్ ఎస్ ఐ ఎన్ రవికుమార్ పోలీస్ అమరవీరుల జ్ఞాపకాలను స్మరిస్తూ సైకిల్ యాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా ఏసిపి మడత రమేష్ మాట్లాడుతూ యువకులు రైతులు పోలీసు అమరవీరుల దినోత్సవ సైకిల్ యాత్రలో పాల్గొన్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు, ముత్తారం ఎస్ఐ ఎన్ రవికుమార్, మంథని ఎస్ఐ సాగర్, కమాన్పూర్ ఎస్సై ప్రసాద్, వి పి సి సౌజన్య, ప్రత్యూష శ్వేత సిబ్బంది పాల్గొన్నారు. ముత్తారం ఎస్సై ఎన్ రవికుమార్ మండల తరపున పోలీస్ అమరవీరుల సైకిల్ యాత్రలో సహకరించి పాల్గొన్న యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# కురిక్యాలలో ఉద్రిక్తత


**- పాఠశాల ఆవరణలోకి ప్రవేశించేందుకు బీజేపీ నాయకుల యత్నం- అడ్డుకున్న పోలీసులు- రోడ్డుపై బిఆర్ఎస్ నాయకుల ధర్నా-కురిక్యాల జెడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలుపై సస్పెన్షన్ వేటు-నిందితుడు ఎం డి యాకుబ్ పాషా అరెస్ట్-రిమాండ్ కు తరలించిన పోలీసులు**






**కరీంనగర్ బ్యూరో,అక్టోబర్ 28( ప్రజాజ్యోతి):** గంగాధర కురిక్యాల పాఠశాలలో జరిగిన లైంగిక వేధింపుల ఘటనపైప్రభుత్వపరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి.మంగళవారం గంగాధర శాఖ బీజేపీ నాయకులు పాఠశాల ఆవరణలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా, వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు పాఠశాల గేట్ ముందు బైఠాయించి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గంగాధర ఎక్స్ రోడ్ వద్ద స్థానిక నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. బాధిత బాలికలకు న్యాయం జరగాలని, పాఠశాలప్రధానోపాధ్యాయురాలిని, సంబంధిత ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే, ఈ ఘటనకు కారణమైన నిందితుడు యాకూబ్‌పై కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.ఆఫీస్ సబార్డినేట్ ఎండి. యాకుబ్ పాషా బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనలో సంఘటనను ఉన్నతాధికారులకు నివేదించడం, వాస్తవాలు దాచడం, నిర్లక్ష్యం కారణంగా జడ్పీహెచ్ఎస్ కురిక్యాల గ్రేడ్-2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు టీ.కమలను విధులనుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు.కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ యాకూబ్ పాషా లైంగిక వేధింపులకు పాల్పడ్డాడనే ఆరోపణల నేపథ్యంలో వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముగ్గురు సభ్యుల అధికారుల బృందాన్ని విచారణకు ఆదేశించారు.విచారించిన బృందం తమ నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించింది. ప్రధానోపాధ్యాయురాలు కమల జరిగిన సంఘటనను దాచిపెట్టాల్సిందిగా పాఠశాల సిబ్బందిని బెదిరించారని, విద్యార్థుల భద్రతను ఆమె విస్మరించారని, జరిగిన సంఘటనను ఉన్నతాధికారులకు తెలియజేయకుండా వాస్తవాలు దాచారని విచారణ కమిటీ తమ నివేదికలో వెల్లడించింది.దీంతో కురిక్యాల జిల్లా పరిషత్ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయురాలు టీ.కమలను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు అమలులో ఉన్నంతకాలం ప్రధానోపాధ్యాయురాలు కమల ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళరాదని ఆదేశించారు. ఈ ఘటనలో ఆఫీస్ సబార్డినేట్ యాకూబ్ పాషా ఇదివరకే సస్పెన్షన్ చేశారు.

**ఎం డి యాకుబ్ పాషాను రిమాండ్ తరలించిన పోలీసులుపోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సీరియస్:**అభం శుభం తెలియని అమాయకులైన మైనర్ బాలికలపై వేధింపులకు పాల్పడుతున్న క్రూరులు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని సోమవారం కరీంనగర్ జిల్లాలో జరిగిన సంఘటన పై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటన విడుదల చేశారు.వివరాల్లోకి వెళ్లితే గంగాధర మండలం కురిక్యాల గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహమ్మద్ యాకూబ్ పాషా అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా పాఠశాలలో చదువుతున్న మైనర్ విద్యార్థినిలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురిచేస్తున్నట్లు, పాఠశాల సెలబ్రేషన్ రోజున విద్యార్థినిలతో ఫోటోలు దిగగా వాటిని మార్ఫింగ్ చేశానని బెదిరించి పోస్ట్ చేశాడని ఫిర్యాదులు అందగా జిల్లా చైల్డ్ అండ్ మహిళ వెల్ఫేర్ అధికారి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మండల విద్యాధికారి మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి పాఠశాలను సందర్శించి బాధిత విద్యార్థినిల నుండి


PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR, KARIMNAGAR DISTRICT
Present : Pamela Satpathy, I.A.S

Rc.No. 126/A3/2025 Date:27.10.2025

Sub:- Public Services- School Education Department-Karimnagar-Smt T.Kamala GHM-II, ZPHS Kurikyala , Mdl: Gangadhara- Report on sexual abuse incident Enquiry conducted – Gross negligence in reporting the incident to the higher authorities and suppressing the facts - Suspension from services-Orders issued.

Ref:- 1) Enquiry Report of three member Committee, Date:27.10.2025
2) DEO Karimnagar proc. Rc.No. 125/A3/2025, Dated 27.10.2025.

@@@

ORDER:-

Whereas it was noticed that, Smt T.Kamala Gazetted Headmaster Gr-II, ZPHS Kurikyala , Mdl: Gangadhara , Dist:Karimnagar has shown gross negligence in discharging her legitimate duties as follows.

- The accused, Sri Md. Yaqoob Pasha, Office Subordinate, has committed a heinous sexual offence constituting aggravated sexual assault under the Protection of Children from Sexual Offences (POCSO) Act, 2012.
- The Headmaster intimidated the school staff to conceal the incident. She exhibited grave administrative failure by neglecting her responsibility to ensure the safety and security of students, despite the offences occurring in the school premises during school hours.
- The Headmaster's gross negligence in discharging her legitimate duties resulted in a severe breach of child safety and protection.

And whereas the undersigned, after careful consideration of the available material and having regard is satisfied that, it is necessary to initiate disciplinary proceedings against Smt T.Kamala Gazetted Headmaster Gr-II, ZPHS Kurikyala,Mdl: Gangadhara, Dist:Karimnagar are contemplated.

And whereas, the undersigned, after careful consideration of the available material and having regard to the circumstances, is satisfied that, it is necessary to place Smt T.Kamala Gazetted Headmaster Gr-II, ZPHS Kurikyala , Mdl: Gangadhara , Dist:Karimnagar under suspension with immediate effect.

Now, therefore in exercise of the rules prescribed in T.G. civil Services (CCA) Rules 1991, the undersigned is hereby place Smt T.Kamala Gazetted Headmaster Gr-II, ZPHS Kurikyala , Mdl: Gangadhara , Dist:Karimnagar under suspension with immediate effect. She shall continue to be under suspension until the conclusion of the disciplinary proceedings.

It is further ordered that during the period of this order remain in force, Smt T.Kamala Gazetted Headmaster Gr-II, ZPHS Kurikyala,Mdl: Gangadhara ,Dist:Karimnagar shall not leave the headquarters without prior permission of the undersigned. The individual shall be paid subsistence allowance during the period of his suspension as per F.R. 53.

Action should be taken accordingly and receipt of these proceedings should be acknowledged forthwith.

Sd/- Pamela Satpathy
District Collector & Magistrate
Karimnagar

To
Smt T.Kamala Gazetted Headmaster Gr-II, ZPHS Kurikyala,Mdl: Gangadhara,Dist: Karimnagar
Copy to the Regional Joint Director of School Education, Warangal, T.G. for necessary action.

//Attested//
District Educational Officer
Karimnagar

సమగ్ర వివరాలు సేకరించారని, ఫిర్యాదులో పేర్కొన్న అభియోగాలు నిజమేనని అధికారుల కమిటీలో తేలింది. సోమవారం సాయంత్రం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ.కమల గంగాధర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అట్టి ఫిర్యాదు స్వీకరించిన సీఐ ప్రదీప్ ఆధ్వర్యంలో ఎస్సై వంశీకృష్ణ బి ఎన్ ఎస్. ఫోక్సొఐటీ చట్టాల్లో కఠినమైన శిక్షణలో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కేసు విచారణకై కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ స్వయంగా విచారణ చేపట్టి నిందితుడు విద్యార్థినిలపై లైంగిక దాడికి పాల్పడ్డట్లు రుజువైనట్లు నిందితుని వెంటనే పట్టుకోవాల్సిందిగా ఆదేశించినట్లు కమిషనర్ తెలిపారు. మంగళవారం ఉదయం కరీంనగర్ పరిసర ప్రాంతమైన రేకుర్తి చౌరస్తా వద్ద నిందితున్ని అదుపులోకి తీసుకొని వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరు పరచగా జ్యూడిషియల్ రిమాండ్ విధించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం ఒక ప్రకటనలో తెలిపారు.మైనర్ బాలికలపై అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగిక దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఏసిపి విజయ్ కుమార్ హెచ్చరించారు అంతేకాకుండా పాఠశాలలో విద్యార్థినిలు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు చేసే మహిళలపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే నిర్భయంగా ఫిర్యాదు చేయాల్సిందిగా కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా వెల్లడించారు.

**విద్యార్థినీల పట్ల ఇంత అమానుషమామాజీ ఎమ్మెల్యేసుంకె రవిశంకర్:**గంగాధర మండలం కురిక్యాల జడ్పి ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘటనలో బాధ్యులైన ప్రతి ఒక్కరిని తమ ఉద్యోగాల నుండి రిమూవ్ చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మంగళవారం కురిక్యాల జడ్పీ ఉన్నత పాఠశాలను స్థానిక బిఆర్ఏస్ నాయకులతో కలసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలో ఏం జరుగుతుందోనని కనీసం ఒక్కనాడు కూడా సమీక్షలు చేయలేని అసమర్ధ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలన్నారు.మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

**కురిక్యాల ఘటనపై చొప్పదండి ఎమ్మెల్యే ఆగ్రహం:**గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థనీలపై పాఠశాల అటెండర్ ఎండి. యాకూబ్ పాషా లైంగిక వేధింపుల ఘటనపై చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన పాఠశాల ఉపాధ్యాయులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు ఎమ్మెల్యే హైదరాబాదులోని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తో ఫోన్లో మాట్లాడారు.సంఘటనపై పూర్తి నివేదికలను తీసుకోవాలని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరినీ వెంటనే బదిలీ చేయాలని, బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఎమ్మెల్యే సత్యం ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి కురిక్యాల పాఠశాలలోని ఉపాధ్యాయులందరికీ మెమోలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారిని ఇతర పాఠశాలలకు బదిలీ చేసే ప్రక్రియను ప్రారంభించారు.

## ఎమ్మార్పీఎస్ నూతన మండల కన్వీనర్ గా ఏదుల్లా ప్రవీణ్

**నియామక పత్రాన్ని అందించిన ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ మడిపల్లి దశరథం**



**సుల్తానాబాద్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు కో ఇన్చార్జి ఏక్ శంకర్ ఆదేశాల మేరకు మంగళవారం సుల్తానాబాద్ ఐబి గెస్ట్ హౌస్ లో మండల నూతన కమిటీని ప్రకటించారు ఎమ్మార్పీఎస్ సుల్తానాబాద్ మండల కన్వీనర్ గా ఏదుల్లా ప్రవీణ్ ఎం ఎస్ పి మండల కన్వీనర్ గా కన్కం శంకర్ కో కన్వీనర్ గా అడ్లూరి గంగారం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సుల్తానాబాద్ మండల ఇన్చార్జ్ మడిపల్లి దశరథం తెలియజేశారు నూతన నియమితులైన కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 1న హైదరాబాదులో ర్యాలీని విజయవంతం చేయండి** :ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి ( సీజేఐ ) దాడిని ఖండిస్తూ నవంబర్ 1 తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ర్యాలీకి మండలం నుండి ప్రతి గ్రామాలలో మాదిగ సోదరీ సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సుల్తానాబాద్ మండల ఇన్చార్జి మడిపల్లి దశరథం పిలుపునిచ్చారు.

## నవంబరు ఒకటిన చలో హైదరాబాద్




**వీర్నపల్లి అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి ):**
వీర్నపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు గద్దరాశి భగవంతం మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సీజేఐ గవాయ్ దాడిని నిరసిస్తూ వచ్చే నెల నవంబర్ 1న హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ర్యాలీని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని వీర్నపల్లి మండల దళితులందర్నీ ప్రజాస్వామ్య వాదులను మానవతావాదులను పార్టీలకతీతంగా కులాల కచ్చితంగా పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గద్దరాశి భగవంతుం మాదిగ, మల్లారపు రాజయ్య మాదిగ మోజేష్ ,మల్లారపు లక్ష్మణ్ మాదిగ, మల్లారపు రవి మాదిగ ,పార్లపల్లి దేవయ్య మాదిగ ,బస్సుల గంగారాజ్ , దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 360 పశువులకు గాలికుంటు టీకాలు

**చొప్పదండి, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):**
చొప్పదండి మండలం రుక్మాపూర్, రేవెల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పశువైద్య శిబిరాల్లో 360 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసినట్లు చొప్పదండి పశువైద్యాధికారి డాక్టర్ శశికాంత్ రెడ్డి తెలిపారు. కాగా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వైద్య శిబిరాలను సందర్శించి పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆర్నకొండ పశువైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యంకుమద్దతు ధర

**-రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి**

**వేములవాడ, అక్టోబర్ 28, (ప్రజాజ్యోతి):** చందుర్తి మండలంలో లింగంపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి, ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు.రైతులు దళారులకు దాన్యం విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో అన్ని గ్రామాల్లో దాన్యం



కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పవన్ కుమార్, నాయకులు గణేష్, రాములు, కృష్ణ రైతులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధనే లక్ష్యం

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు**

**వేములవాడ, అక్టోబర్ 28, (ప్రజాజ్యోతి):** బీసీల బలోపేతం అంశంపై వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని శ్రీ కన్వెన్షన్ హాల్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్లా జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా గుండెకార్ల నరేష్ కుమార్ ని ఎన్నుకొని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ బీసీ లకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో సమాన హక్కులు లభించే వరకు మా పోరాటం ఆగదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ సాధన మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. చట్ట సభల్లో బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్ రావాల్సిందేనని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు కావాలనీ, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటా ఇవ్వడం అనివార్యం అని, ఆ సాధన జరిగే వరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిరంతర పోరాటం కొనసాగిస్తుందని పర్శరాములు వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రెడ్డవేణి పరుశరామ్, జిల్లా కన్వీనర్ గడ్డం నరేష్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులురాలు, నాగారం




కొమురవ్వ, వీర్నపల్లి మండలం అధ్యక్షులు పరమాల మల్లేశం, వేములవాడ అర్బన్ మండలం అధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, రుద్రంగి మండలం అధ్యక్షులు మీసాల మల్లేష్ పటేల్, బోయినపల్లి మండలం అధ్యక్షులు పెంచల మహేష్, చందుర్తి మండలం ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్, మహిళా విభాగం మండల అధ్యక్షులురాలు పండుగ గంగ, బాధ పోచవ్వ, బోడ లక్ష్మి, మంజుల, జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్ యాదవ్, వేములవాడ అర్బన్ మండలం ప్రధాన కార్యదర్శి పోచంపల్లి కనకరాజు, వేములవాడ రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి చింతలకోటి రాజు, ఆరెపల్లి గ్రామ అధ్యక్షులు సోలెంకి కృష్ణ, గుండెకార్ల సురేష్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ




**సుల్తానాబాద్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్1వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ విశాల మహాధర్నా కార్యక్రమం నిర్వహించనున్నరు. ధర్నా సంబందించిన పోస్టర్ ను మంగళవారం రోజున సుల్తానాబాద్ డా,బిఆర్ అంబేద్కర్ విగ్రహంవద్ద బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలోజిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బిసిల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయడంలో కాంగ్రెస్,బీజేపీ,పార్టీలు అన్యాయం చేస్తున్నయని అన్నారు. అగ్రకుల నాయకత్వం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు బిసిలపై కపటప్రేమ చూపుతూ మోసపూరిత జీవోలను తెస్తు మభ్యపెడుతున్నాయని అన్నారు. పార్లమెంట్ లో చట్టసవరణ చేసి42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బిజెపి ప్రభుత్వం, బిసి వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా బీజేపీ,కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలుపరోక్షంగాకలసికుట్రపన్నుతున్నాయనిఅన్నారు. తెలంగాణ లో బిసిలకు వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర రాజధానిలో విశాల మహాధర్నా నిర్వహిస్తున్నమని, బహుజన వాదులు బిసిసంఘాల నాయకులు అందరూ భారీగా తరలి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు గొట్టే రాజు,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య,ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్ ,సీనియర్ నాయకుడు పొగుల ఆనంద్ ,అసెంబ్లీ మహిళా కన్వీనర్ కల్వల శోభ ,సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్,పట్టణ అధ్యక్షుడు మాతంగి శంకర్,పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద,బొంకురి రమేష్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**



**కోనరావుపేట: అక్టోబర్.28(ప్రజాజ్యోతి):** ప్రభుత్వము ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని ఏఎంసీ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం లోని గోవిందరావుపేట తండా,బావుసాయిపేట, మామిడిపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాక్స్ చైర్మన్ బండ నర్సయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అన్ని రకాల వసతులు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం సన్న రకాల వడ్లను పండించే రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాలుకు అదనంగా రూ.500 అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, డీపీఓ శ్రీనివాస్, ఏపీఎం సరస్వతి,నందు గౌడ్, బాలరాజు,నర్సయ్య, భాస్కర్,సాగర్ ప్రభాకర్ రెడ్డి, పద్మావతి నాయకులు ప్రకాష్,భూక్య తిరుపతి, శ్రీనివాస్,మల్లేశం రాంరెడ్డి, అమృతరావు, సెక్రెటరీలు నవీన్,సతీష్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఐకెపి సెంటర్లను వెంటనే ప్రారంభించాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి**

**సుల్తానాబాద్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** గ్రామాలలో ఐకెపి సెంటర్లు వెంటనే ప్రారంభించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. మంగళవార సుల్తానాబాద్ బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి హాజరై మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో గ్రామాలలో ఐకెపి సెంటర్లు వెంటనే ప్రారంభించి రైతుల వద్ద నుండి కొనుగోలు ప్రారంభించాలని అన్నారు ఈకార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, మాటూరి వెంకట స్వామి మాజీ సర్పంచ్, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్, గుడ్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు బూసరపు సంపత్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఎల్లంకి రాజన్న, చిట్టవేణి సదయ్య, శేఖర్ మాస్టర్, వలస సాయి కిరణ్, మెండ శంకరయ్య,బత్తుల చందు, రాఘవ రెడ్డి, హరీష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి నిర్మూలన అత్యంత అవసరం

**రామగిరి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** అవినీతి నిర్మూలన అత్యంత అవసరమని వీటీసీ ఇన్‌ఛార్జి మేనేజర్ అనంతుల శ్రీనివాస్, ఇన్‌స్ట్రక్టర్లు నాగేల్లి సాంబయ్యులు పేర్కొన్నారు. విజిలెన్స్ వీక్ సందర్భంగా అవినీతి నిర్మూలన మన అందరి ఉమ్మడి బాధ్యత అనే నినాదంతో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వెంకన్న ఇచ్చిన పిలుపు మేరకు ఎంవీటీసీ ఏపిఏ కేంద్రంలో మంగళవారం సత్యనిష్ఠ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. సమాజ అభ్యున్నతికి అవినీతి నిర్మూలన అత్యంత అవసరమని, ప్రతి ఉద్యోగి బాధ్యతతో వ్యవహరించాలని శిక్షణార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీటీసీ ఇన్‌ఛార్జి మేనేజర్ అనంతుల శ్రీనివాస్, ఇన్‌స్ట్రక్టర్లు నాగేల్లి సాంబయ్య, మార్త వీరన్న వీటీసీ సిబ్బంది దివ్య, రేఖ, సుమలతతో పాటు శిక్షణార్థులు పాల్గొన్నారు.



# లంచాలు తీసుకుంటున్న అధికారులను ప్రభుత్వం శాశ్వతంగా ఉద్యోగం నుండి తీసి వేయాలి

**మండల బి.ఆర్ఎస్ అధ్యక్షుడు పోతి పెద్ది కిషన్ రెడ్డి**



**ముత్తారం అక్టోబర్ ,28 (ప్రజాజ్యోతి):** మంగళవారం రోజు మండల బీ.ఆర్ఎస్ అధ్యక్షులు పోతి పెద్ది కిషన్ రెడ్డి స్పందిస్తూ ఇటీవల విచ్చలవిడిగా అవినీతి చేస్తూ పట్టుబడుతున్న అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. అవినీతికి పాల్పడుతు లంచలు వసూలు చేస్తున్న అధికారులపై ప్రభుత్వం ఎలాంటి కఠినమైన చర్యలు తీసుకోక పోవడం వల్లే లంచగొండితనం పెరుగుతుందని పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రోజుకో అధికారి ప్రజలను రైతులను పిడిస్తూ లంచాలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడుతు కోర్టుకు వెళ్తూ యధావిధిగా విధులు నిర్వహిస్తున్నారని వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వల్లే అవినీతికి పాల్పడుతున్న అధికారులు దర్జాగా రైతుల నుండి లంచాలు వసూలు చేస్తూ ప్రభుత్వ నుండి వచ్చే జీతభత్యాలను పొందుతున్నారని అన్నారు. అవినీతికి పాల్పడ్డ అధికారులను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగిస్తూ వారి కుటుంబీకులకు ప్రభుత్వపరంగా ఎలాంటి సంక్షేమ పథకాలు ఉద్యోగ అవకాశాలు లేకుండా చట్ట సవరణ చేయాలని ఆయన సూచించారు. ప్రజలను, రైతులను పిడుస్తూ లంచాలు తీసుకునే వారికి ఇదొక గుణపాఠం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# అంతర్జాతీయ కూచిపూడి నృత్యపోటీల లో పారమిత విద్యార్థులు ప్రతిభ



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 28( ప్రజాజ్యోతి):** ఇటీవల అంతర్జాతీయ కర్ణాటిక్ మ్యూజిక్ అండ్ డ్యాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కూచిపూడి నృత్య పోటీలలో పారామిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఈ నృత్యపోటీలలో యస్.అక్షయ సాయి , యం.స్నేహారెడ్డి , యస్.అద్వైత , యం.ప్రణవసాయి,హంసికాయాదవ్,సి. హెచ్.హనీష,వి.సాకేత్, అశ్విక్ యాదవ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం , కాశీ విశ్వనాథ ఆలయం, అంతర్జాతీయ కర్ణాటిక్ మ్యూజిక్ అండ్ డ్యాన్సర్స్ అసోసియేషన్, నోబుల్ వరల్డ్ రికార్డ్ , భుప్లాస్ వరల్డ్ రికార్డులనుండి ప్రశంసా పత్రాలు, మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన,అనూకర్ రావు, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రాము, నాగరాజు, నాట్యాచార్యులు వి.రంగాచార్యులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు



**గోదావరిఖని , అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):** రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి మంగళవారం గోదావరిఖని లయన్స్ క్లబ్ భవన్ లో షుగర్,రక్త పరీక్షలు నిర్వహించారు.అనంతరం కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి బాధితులను తరలించారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ కజాంపురం రాజేందర్ హాజరై మాట్లాడుతూ 5దశాబ్దాలుగా పారిశ్రామిక ప్రాంతంలోని పేదలకు రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్సలు నిర్వహిస్తున్నామని,నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వారంలో రెండు రోజులు లయన్స్ భవన్లో ఉచిత కంటి పరీక్షలతో పాటు షుగర్ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని,సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కంటి ఆపరేషన్లు అవసరం ఉన్న వారిని రేకుర్తికి తీసుకెళ్లి ఆపరేషన్ చేయించిన తర్వాత రెండు రోజులకు తిరిగి గోదావరిఖనికి తీసుకువస్తామని చెప్పారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లవ్వ, ఉపాధ్యక్షులు పోకల ఆంజనేయులు,సెక్రటరీ ముడతనపల్లి సారయ్య,ట్రెజరర్ రాజేంద్ర కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేకుర్తి ఆసుపత్రి వైద్యులతో పాటు సీనియర్ లయన్స్‌క్లబ్ సభ్యులు బంకరామస్వామి,తిలక్‌చక్రవర్తి,ఆకుతోటరంగమ్మ,సత్యనారాయణ పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా ఇండ్లపై పడిపోయిన కరెంట్ వైర్

**ఇంటి నుంచి బయటికి రాకపోవడంతో ప్రాణాపాయం తప్పింది**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి )** ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో 11కెవి లైన్లు ఇండ్ల మధ్యలో నుంచి వెళ్తున్నందువల్ల కరెంటు షాక్ గురయ్య ప్రమాదం ఉన్నందువల్ల తక్షణమే తొలగించాలని తుర్కపల్లి వాసులు డిమాండ్ చేశారు .ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామీనికి చెందిన కర్రోళ్ల రేణుక, మౌనిక ల ఇండ్లపై నుండి 11 %ెఙ% కరెంట్ వైర్ లైన్ ఉండగా దీని వలన ఎప్పటికైనా ప్రమాదం ఉందని ఎన్నో సార్లు అధికారులకు విన్నవించుకున్నా చలనం లేదని అన్నారు మంగళవారం రోజు 11 కేవి కరెంట్ లైన్ ఇండ్లపై పడిపోయింది.ఇంట్లో టీవీ చూస్తున్న కర్రోళ్ల రేణుక, మౌనిక లు బైటకు రాకపోవడం తో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు.ఏప్పటికైనా ఈ వైర్ లైన్ వల్ల ప్రమాదం పొంచి ఉందని అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనాసంబంధితఅధికారులు స్పందించిఈవైర్లనుతొలగించాలని ఇంటియజమానులుకాలనీవాసులు డిమాండ్ చేశారు.

# రైతును రాజు చేసిన కాంగ్రెస్

**- దళారి వ్యవస్థకు చెక్- ఏఎంసీ చైర్మన్ వైనాల రాజులిలి**



**రామగిరి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):**రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత అని కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దళారి వ్యవస్థ రూపుమాపబడిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో సీసీఐ ఆధ్వర్యంలో కమాన్‌పూర్ మండలం గొల్లపల్లిలోని పరమేశ్వర అగ్రోస్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ వేణు, డీఎంవో ప్రవీణ్ రెడ్డి లతో కలిసి ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చిన ఘనత తమదేనని చెప్పారు. 8 తేమ శాతంతో పత్తికి రూ.8,110 మద్దతు ధర ప్రకటించడం రైతులకు లాభదాయకమని తెలిపారు. కిసాన్ కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి రావడంతో రైతులు నేరుగా మద్దతు ధరకు పత్తి విక్రయించుకునే అవకాశం కలిగిందని వివరించారు. దళారుల ప్రమేయం లేకుండా రైతు నేరుగా ప్రభుత్వ నిర్ణీత ధరకు అమ్ముకునే సదుపాయం కల్పించిందని తెలిపారు. కౌలు రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో కౌలు రైతు ధ్రువీకరణ పత్రం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, ఎంపీడీవో గంగాల లలిత, మాజీ ఎంపీపీలు మల్యాల రాంచంద్రం గౌడ్, తోట చంద్రయ్య, మాజీ సర్పంచులు కటకం రవీందర్, ఆకుల ఓదెలు, శిలారపు అనిత మల్లయ్య, జిన్నింగ్ మిల్ల యజమాని కృష్ణ అగర్వాల్, ఏఎంసీ కార్యదర్శి సురేందర్, ఆర్ఐస్రవంతి, వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, డైరెక్టర్లు గుగులోతు ప్రవీణ్ నాయక్, సిద్ధం కృష్ణ, ఆరెల్లి శ్రీనివాస్, రొంపికుంట వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిన్నింగ్ మిల్ల యజమాని కృష్ణ అగర్వాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, జాయింట్ కలెక్టర్ వేణు సహా పలు అధికారులను, రైతు నాయకులను ఘనంగా సన్మానించారు.

# నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

**- మున్సిపల్ కమిషనర్ రవీందర్**

**కోరుట్ల,అక్టోబర్ 28 ప్రజాజ్యోతి:** కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు అధికారులు మంగళవారం రోజున కోరుట్ల పట్టణంలోని కిరాణా దుకాణాలు మరియు ప్లాస్టిక్ ఏజెన్సీలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని 8000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది.దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి ,లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది.అలాగే ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్-డబ్ల్యూఎం-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును.ఈ తనిఖీలు సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ ,అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, హేమంత్, రాజు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్పైరో మెస్పిన్, ప్రొపర్గేట్ పిచికారితో కంకినల్లి నివారణ

**- మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్**

**రామగిరి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** స్పైరో మెస్పిన్, ప్రొపర్గేట్ లను సమపాళ్లతో పిచికారి చేస్తే వరి పంటకు సోకే కంకినల్లిని నివారించవచ్చని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం ఆదివారంపేట గ్రామంలో వరి పొలాలని రైతులతో కలిసి చేసిన సందర్శనలో వరిలో కంకినల్లి, అగ్గి తెగులు సోకడం గమనించినట్లు పేర్కొన్నారు. కంకినల్లి ఆశించిన వరిపై గొలుసు నల్లగా మారి తద్వారా పంట దిగుబడి తగ్గుతుందన్నారు. ఈ తెగులు నివారణకు ఎకరానికి స్పైరో మెస్పిన్, ప్రొపర్గేట్ లను 2 ఏంఎల్ నీ ఒక లీటర్ నీటితో పిచికారి చేయాలని సూచించారు. అదే విధంగా అగ్గి తెగులు సోకిన వరి పైరు ఆకులపై కండే ఆకారంతో మచ్చలు, కంకి నల్లగా మారి గొలుసు తాలుగా మారుతుంది. దీని నివారణకు ఐసోప్రో తయోలిన్ 2 ఏంఎల్



నీ ఒక లీటర్ నీటితో, టెబుకోనజోల్ 2 ఏంఎల్ నీ ఒక లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఏఈఓలు నవీన్, అరవింద్, రైతులు పాల్గొన్నారు.

# రక్తదానంలో ఆదర్శంగా నిలిచిన రాజన్నపేట ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ గౌడ్

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మంగళవారం పోలీసులు నిర్వహించిన రక్తదాన శిబిరంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు తాళ్లపల్లి శ్రీధర్ గౌడ్ రక్తదానం చేశారు. అమరులకు



త్యాగాలకు నివాళులువ సమాజానికి ఆదర్శంగా నిలిచిన ప్రధానోపాధ్యాయులకు ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి కృష్ణ హరి ,మధుమాలతి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ,రాజన్నపేట ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పలువురు ఆయనను అభినందించారు.

# పోలీస్ శాఖపై భరోసాకే ఓపెన్ హౌస్ కార్యక్రమం

**కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్**

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 28,ప్రజాజ్యోతి:** పోలీస్ శాఖపై భరోసా శాఖ కల్పించేందుకే ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ అన్నారు,మంగళవారం కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో పోలీసుల ఆధ్వర్యంలో అక్టోబర్ 21 నుండి వ 31 వరకు నిర్వహిస్తున్న పోలీస్ ఫ్లాగ్ డే లో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు,విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించామని తెలిపారు,ముఖ్యంగా షీ టీం, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, యాంటీ నార్కోటిక్ సెల్ విభాగాల స్టాల్స్ ఏర్పాటు చేసి, విద్యార్థులకు వాటి గురించి పూర్తి వివరాలు తెలిపినట్లు పేర్కొన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలు




తెలిపే స్టాల్‌ను విద్యార్థులు ఆసక్తిగా సందర్శించాయన్నారు,ఈ కార్యక్రమంలో అధికారులు,పోలీసు సిబ్బంది పలు.పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్ష పదవిలో బీసీలకు అవకాశం ఇవ్వాలి

**జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ**



**కథలాపూర్, అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి పదవిలో బీసీలకు అవకాశం కల్పించాలని జిల్లా మునూరు కాపు సంఘం అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ కోరారు. శుక్రవారం హైదరాబాదులో పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సందర్భంగా శాలువ కప్పి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా చెదలు సత్యనారాయణ మహేష్ కుమార్ గౌడ్ తో ముచ్చటించారు. బీసీలకు 42%రిజర్వేషన్లు కల్పించిన తరహాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యకుల నియామకాల్లో కూడా బీసీలకు ప్రాధాన్యం కల్పించి అవకాశాలు ఇవ్వాలని కోరారు. విద్యార్థి దశ నుండి పనిచేస్తూ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులుగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా డిసిసి మెంబర్ గా రెండు పర్యాయాలు మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఇలా పలు కాంగ్రెస్ పార్టీ లో సేవలందించిన తనకు జిల్లా అధ్యక్ష స్థానంలో చోటు కల్పించాలని కోరారు. వెంట మున్నూరు కాపు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, గోపి తదితరులు ఉన్నారు.

# జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఆహ్వానం

**- పెద్దపల్లి డిస్టిక్ మై భారత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు**

**రామగిరి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :** మై భారత్ (మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ అఫైర్స్ ) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక ఆధ్వర్యంలో పెద్దపల్లి ఐటిఐ కళాశాల మైదానంలో డిస్టిక్ లెవెల్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 31 నుండి సెప్టెంబర్ 01 వరకు నిర్వహించే క్రీడా పోటీలలో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్ ,షార్ట్ పుట్ , బ్యాడ్మింటన్ , చెస్ లపై టోర్నమెంట్ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో పాల్గొనే ఆసక్తి గల క్రీడాకారుల వయసు :15 నుండి 29 లోపు గల పురుషులు, మహిళలు ముందుగానే రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కొరకు రేషవేణి మహేష్: 7993604489, రాకేష్ : 7780674425, వేగోళం రిషి : 9390559514, కర్ణాకర్ రెడ్డి : 9908133143 నిర్వాహకులను సంప్రదించాలని పేర్కొన్నారు.




# పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ప్రముఖులు రక్తదానం



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 28( ప్రజా జ్యోతి):** పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సిరిసిల్ల లోని లక్ష్మీ కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎన్నారై బొమ్మ కంటి సతీష్ కుమార్ గుప్తా, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి 51వ సారి, ప్రముఖ పత్రిక విలేఖరి కొండవు జగదీశ్వర్ కలిసి రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా వారికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అభినందన పత్రంతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు .సమాజ సేవలో తోడ్పడినందుకు వారిని అభినందించారు.

# ఆలయాల్లో కార్తీకమాస ఆకాశదీపాల శోభ





**ఇల్లందకుంట,అక్టోబర్28 ( ప్రజాజ్యోతి ):** కార్తీక మాసం సందర్భంగా ఇల్లందకుంట మండలంలోని పలు ఆలయాల్లో ఉండే గజ స్థంబాలపై ఆకాశ దీపాలను వెలిగిస్తూ భక్తులు మొక్కులు చెల్లిస్తున్నారు. ఇల్లందకుంట రామాలయంలో, సిరిసేడు శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి దేవస్థానం లో ప్రతి రోజు సాయంత్రం వందలాదిమంది భక్తులు దీపారాధన చేసి, గజ స్థంభం పైకి దీపం లాగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులకు దాతల సహకారం తో ఉసిరిక భోజనాల వితరణ నిర్వహిస్తామని తెలిపారు.. ఆకాశ దీపారాధన కార్యక్రమం నవంబర్ 19 వరకు కొనసాగుతుందని ప్రతి సోమవారం భక్తులకు సాయంత్రం 6:30లకు ఉసిరిక భోజనాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి దేవస్థాన కమిటి చైర్మన్ కొండ విజయ్ తెలిపారు.

# కరీంనగర్ లో వైద్యుడి ఆత్మహత్య

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 28,ప్రజాజ్యోతి:**అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి రాకపోవడంతో మనస్తాపానికి గురైన ఓ వైద్యుడి మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కరీంనగర్ టూ టౌన్ పరిధిలో చోటుచేసుకుంది. టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ మంకమ్మతోటలో నివాసం ఉంటున్న ఎంపటి శ్రీనివాస్ అనే వైద్యుడు కొందరి వ్యక్తులకు అవసరానికి డబ్బులు ఇవ్వడంతో పాటు బ్యాంకు లోన్ లకు మధ్యవర్తిగా ఉన్నాడు,సదరు వ్యక్తులు డబ్బులు తిరిగి ఇవ్వక పోగా బెదిరింపులకు పాల్పడడం జరిగింది,అలాగే శ్రీనివాసును మధ్యవర్తిగా పెట్టి లోన్లు తీసుకున్నవారు లోన్లు కట్టకుండా పోవడంతో పాటు తిరిగి శ్రీనివాసుని బెదిరించడంతో మనస్థాపానికి గురై మంగళవారం తన ఇంట్లో పాయిజన్ ఇంజక్షన్ తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు, మృతుని భార్య విప్లవ శ్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.



# భార్యను కొట్టిన కేసులో భర్త అరెస్ట్

**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 28,ప్రజాజ్యోతి:**భార్యను కొట్టిన కేసులో భర్తను మంగళవారం కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు, కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆరేపల్లి గ్రామానికి చెందిన సత్తినేని కరుణాకర్ అనే వ్యక్తి మద్యానికి బానిసై తన భార్యను మద్యం సేవించి రోజు కొట్టేవాడు, సెప్టెంబర్ 15న తాగి వచ్చిన కరుణాకర్ తన తన ఇద్దరు పిల్లల ముందే ఇష్టం వచ్చినట్లు కర్రతో భార్యను కొట్టాడు,దీంతో ఆమె రెండు చేతులు,ఇతర భాగాలలో తీవ్రమైన గాయాలయ్యి ఆస్పత్రి పాలైంది, భర్తతో విసుగు చెందిన ఆమె కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో సెప్టెంబర్ 15న ఫిర్యాదు చేసింది,అప్పటినుండి పరారీలో ఉన్న కరుణాకర్ ను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.




# ప్రభుత్వ విప్ ఆది కృషితో నిధుల మంజూరు

**కథలాపూర్, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్ట్ కుడి,ఎడమ కాలువల నిర్మాణానికి ప్రభుత్వం 35.50కోట్లు మంజూరు చేయడం పట్ల కథలాపూర్ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ హర్షం వ్యక్తం తెలిపారు. మంజూరైన నిధులు జిల్లా కలెక్టర్ ఖాతాలో ప్రభుత్వం జమచేసినట్లు, నిధుల మంజూరుకు, రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనులు శరవేగంగా పనులు పూర్తి చేయిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**మెట్ పల్లి, అక్టోబర్ 28, ప్రజా జ్యోతి :**

కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్దిన్ పాషా జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో కేక్ ఏర్పాటు చేసి పాషా తో కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్,పొట్ట రేవంత్,ముద్దం ప్రశాంత్,మజ్జు, దాసం చందు,మద్దెల వసంత్,నిరేటి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# యాజమాన్య హక్కులు లేకుండా రూ.100 కోట్ల ప్రభుత్వ ఆస్తి కబ్జా

**- పెట్రోల్ ,డీజిల్,కిరోసిన్ పంపు కోసం కేటాయిస్తే.. వారసత్వ ఆస్తిగా పంపకాలు**

**- కబ్జా చేసిన 20 గుంటల స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి**

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల టౌన్,అక్టోబర్28,(ప్రజాజ్యోతి):**

జగిత్యాల పట్టణంలోన్యూ బస్టాండ్ వద్ద 1952 ప్రాంతంలో పెట్రోల్, డీజిల్, దుకాణం లేకపోవడం తో ప్రజా అవసరాల కోసం దారం వీర మల్లయ్య కు 20 గుంటల భూమిని మున్సిపల్ కేటాయించింది.కేవలం పెట్రోల్, డీజిల్, కిరోసిన్ ఔట్లెట్ ఏర్పాటు కోసం కేటాయించారు.అయితే ప్రస్తుతం పెట్రోల్ బంక్ కేవలం 4 గంటలు భూమినిమాత్రమే ఉపయోగిస్తున్నారు.1952 లో మున్సిపల్ 20 గుంటలు భూమినిపెట్రోల్ ,డీజిల్ ,కిరోసిన్ పంపు ఏర్పాటు కోసం కిబాల రు.2,000 విలువతో కేటాయించింది.తర్వాత భూమికి సంబంధించిన పత్రాలు సమర్పించాలని మున్సిపల్ కోరినా, దారం వీరమల్లయ్య తన జీవిత కాలంలో ఎటువంటి ఆధార పత్రాలు సమర్పించలేదు. కిబాల1975వరకుమున్సిపాలిటీకిసమర్పించలేకపోయారు.దారం వీరమల్లయ్య మరణంనంతరం వారి వారసులు కిబాలా ను తెర పైకి తీసుకు వచ్చి,కిబాల 1952 లో కేటాయించినట్లు పేర్కొన గా, 1958 లో పత్రం తయారీ అయినట్లు తేలింది.మున్సిపాలిటీ నోటీసులు జారీ చేయటంతోఆక్రమణదారులు కోర్టును ఆశ్రయించడం జరిగింది ,అక్రమనదారులు ఇంజెక్షన్ కోసం వెళ్ళారు, కానీ ఏనాడు యాజమాన్య హక్కులటైటిల్ కోసం కోర్టులను ఆశ్రయించలేదు.దారం వీర మల్లయ్య వారసులకు కోర్టులుఎక్కడకూడాయాజమాన్యహక్కులునిర్ధారించలేదు.అయితే 2004 లో మున్సిపాలిటి ఆస్తుల రక్షణ కోసం జగిత్యాల మున్సిపాలిటి సబ్ కమిటీ వేయగా, వివిధ అంశాలు పరిశీలించి, కి బాల అనుమాస్పదంగా ఉందని తేల్చారు. భూమి కూడా కేవలంపెట్రోల్ ,డీజిల్ ,కిరోసిన్ కోసం మాత్రమే కేటాయించారని ,ఇప్పుడుపెట్రోల్ బంక్ కేవలం 4 గుంటల్లో మాత్రమే ఏర్పాటు చేశారని, మిగిలిన 16 గుంటల భూమి స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ కౌన్సిల్ నంబర్ 140 ద్వారా తీర్మానంచేసింది. వీరమల్లయ్య సోదరుడు పురుషోత్తం వారసత్వ ఆస్తిగా భాగాలుగా చేసుకున్నారు.రెవెన్యూ రికార్డులలో 1954-55 కాస్ర పహాని లోగానీ, పహానిలో గాని పేరు నమోదు కాలేదు. కేవలం కబ్జా కాలంలో మాత్రమే పేర్కొన్నారు.మున్సిపల్ అధికారులు, యవర్ రోడ్డు విస్తరణకు పెట్రోల్ బంక్ వద్ద జనరేటర్ గది తొలగించాలని గతంలో నోటీసు ఇస్తే, మంచాల కృష్ణ రిట్ పిటిషన్ వేశారు. పెట్రోల్ పంపు కోసం కేటాయించిన భూమి మినహా 16 గుంటల భూమి స్వాధీనం చేసుకోవాలనే మున్సిపల్ తీర్మానం 140 రద్దు చేయాలని మరో రిట్ వేశారు.మున్సిపల్ 140 తీర్మానం రద్దు చేయాలనే రిట్ చెల్లదని,యాజమాన్య హక్కుల కోసం సివిల్ కోర్టు కు వెళ్లాలని కోర్టుఆదేశించింది.రోడ్డు విస్తరణకు సంబంధించి ప్రొసీజర్ ఫాలోకావాలనికోర్టుసూచించింది.దీని తోపాటు1952 లో




పెట్రోల్ డీజిల్, కిరోసిన్ పంపు కోసం భూమి కేటాయించినట్లు గా పేర్కొనగా, 1958 లో అమలు చేసినట్లు గా ఉందని కోర్టు తెలిపింది. కిబాలను దారం వీర మల్లయ్య మున్సిపల్ కు జీవిత కాలం సమర్పించకాపోవడం కిబాల అనుమానంగా ఉందని ప్రకటించింది.దారం పురుషోత్తం ఒక సందర్భంలో యాజమాన్య హక్కులు లేవని కబ్జాలో మాత్రమే ఉన్నామని చెప్పారు.దారం వీర మల్లయ్య కబ్జా లో మాత్రమే ఉన్నారని, యజమాని అయి ఉంటే పట్టదార్ కాలం నంబర్ 8 లో నమోదు చేసేవారని,పిటిషనర్ కోర్టుకు సమర్పించిన పత్రంలో సైతం పట్టాదారు కాలమ్ లో పేరు లేదని కోర్టు పేర్కొంది.సహజంగా మున్సిపాలిటీ ,ప్రభుత్వ అనుమతి లేకుండ భూమి కేటాయించరాదు.అదే విధంగా మున్సిపల్ కౌన్సిల్ చేసిన తీర్మానం ఇప్పటికీ తీర్మానం అమల్లో ఉంది.దారం వీర మల్లయ్య వారసులు యాజమాన్యహక్కులుధృవీకరించుకోలేదు.పహనీలో పేరు నమోదు కాలేదు..కి బాలా అనుమానంగా ఉంది అనీజమాన్య హక్కుల ధృవీకరణ కోసం కోర్టు కక్షిదారులకు సూచనలుచేసింది.కోర్టుతీర్పువచ్చి16సంవత్సరాలుఅవుతుంది..ఇప్పటి వరకు కోర్టును ఆశ్రయించలేదు.యాజమాన్య హక్కులు ధృవీకరించుకోకపో తే 20 గుంటల పై ఆస్తి హక్కు ఉండదు.ఏ విధమైన యాజమాన్య హక్కులు లేకుండా సుమారు 100 కోట్ల ఆస్తిని అక్రమంగా అనుభవిస్తున్నారు.హై కోర్టు ఉత్తర్వులు సైతం దారం వీర మల్లయ్య వారసులకు వ్యతిరేకంగా ఉన్నాయి..పెట్రోల్, డీజిల్, కిరోసిన్ కోసం కేటాయించిన భూమిని ఇతర అవసరాలకు వినియోగించడం చట్టపరంగా చెల్లదు.దీనిని వెంటనే మున్సిపాలిటీ కోర్టు కు వెళ్లి భూమిని స్వాధీనం చేసుకోవాలి అని ప్రజలు కోరుతున్నారు.ప్రభుత్వ ఆస్తులు రక్షింప చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని,దీని పై ముఖ్యమంత్రి కి,మున్సిపాలిటీ కార్యదర్శి కి లేఖలు రాస్తానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు,

# ధాన్యం తడువకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**కొడిమ్యాల,అక్టోబర్ 28,(ప్రజాజ్యోతి):**

జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం తడువకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ సూచించారు.మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండలంలోని తిర్మలాపూర్,పూడూర్ గ్రామాల్లో కాపస్ కిసాన్ అప్,ప్రత్తి కొనుగోలు సీసీఐ అంశాలపై రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ పాల్గొని,తదనంతరం తిర్మలపూర్ వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు పలు సూచనలు చేసాడు.వర్ష ప్రభావం ఉన్నందున రైతులు ధాన్యం నిలువ చేసే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జ్యోతి,ఏఈఓ లు,రైతులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



**మెట్ పల్లి, అక్టోబర్28, ప్రజా జ్యోతి:**

పట్టణంలోని హాధ్యా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అనూష అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఏబి పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వారిని సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని వేణు బిర్యానీ సెంటర్ నిర్వాహకుడు వేణు కి సమాచారం తెలుపగా వేణు వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంలో రక్తం అవసరం అని ఫోన్ చేసిన 5 నిమిషాలలో బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదానం చేసిన వేణు ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్, పేషెంట్ బంధువులు అభినందిస్తూ, సన్మానించడం జరిగింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ

**రాయపర్తి అక్టోబర్ 28 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్' గ్రామంలోపాల సుభద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించి న ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పరిధి ఇంచార్జి ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,రాయపర్తి మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, చందు లక్ష్మన్, ఎండీ యకూబ్ స్థానిక నాయకులు అయిన కుందూరు యాదగిరి రెడ్డి, కృష్ణమూర్తి అయ్యగారు, బొడ్డు రంగయ్య, సదా శ్రీనివాస్, బైరు యాకయ్య, పోలేపక బిక్షపతి, డికొండ దేవేందర్, గౌని అఖిల్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని ఆదుకోవాలి

**విజయ డైరీ ద్వారా సబ్సిడీ గేదెలను దాన అందించాలి**

**శ్రీ కృష్ణ పాలకేంద్రం ఆధ్వర్యంలోమంత్రి వాకిటి శ్రీహరికి వినతి**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 28 :**గణపురం మండల కేంద్రంలోని శ్రీకృష్ణ పాలకేంద్రం అధ్యక్షులు మామిండ్ల రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రానికి వచ్చిన పాడి పరిశ్రమ పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. మండల పరిధి రైతులకు 80 శాతం సబ్సిడీ ద్వారా పాడి గేదలు, ఆవులను అందించడంతోపాటు దాన బస్తాలను సబ్సిడీ ద్వారా సరఫరా చేయాలని వినతిలో పేర్కొన్నారు. తెలంగాణ విజయ డైరీ ద్వారా ఈ అవకాశాన్ని రైతులకు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా శ్రీకృష్ణ పాలకేంద్రం పాలకమండలి పాల్గొన్నారు.

## పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) :**

ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తున్న పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా గాయత్రీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ను మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ ఓపెన్ హౌస్ విక్షించేందుకు నగరంలోని పలు విద్యా సంస్థల నుండి వచ్చిన విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధులు, వారు వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, వాటి పనితీరు, బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది చిన్నారులకు వివరించారు.

# జగిత్యాల మున్సిపాలిటికి అత్యధికంగా రూ. 62.50 కోట్ల నిధులు

**-ఎన్నికల కోసం కాదు వచ్చే తరం గురించి పని చేయాలి-ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**జగిత్యాల టౌన్, అక్టోబర్ 28,ప్రజాజ్యోతి:**

జగిత్యాల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో మంగళవారం రోజున ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సమావేశంలో మాట్లాడుతూ 2023లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నిలిచిపోయిన డబుల్ బెడ్ రూం ఇండ్ల అభివృద్ధి పనుల కోసం వినతి పత్రం అందజేయడం జరిగింది.అదే రోజు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జూన్ చివరి వారంలో రూ. 32 కోట్ల నిధులు మంజూరు కావడంతో కరెంట్, డ్రైనేజీ వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. అమృత్ స్కీమ్ లో మంచి నీటి సరఫరా కార్యక్రమం చేపట్టాం.నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ జగిత్యాల లో విలీనం చేశాం.గతంలో నేడు నిరంతరం జగిత్యాల అభివృద్ధి కి ప్రతిపాదనలు పంపిస్తున్నాం.దీపావళి సందర్భంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జగిత్యాల అభివృద్ధికి నిధులు కోరగా అందుకు స్పందించి రూ.62 కోట్ల పైన నిధులు మంజూరు చేశారు. 8 ప్యాకేజీ లలో ప్రతిపాదనలు పంపాలని కోరడం జరిగింది.అర్బన్ హౌసింగ్ కాలనీ కోసం రూ. 20 కోట్లు నిధులకు ప్రపోజల్స్ పంపడం జరిగింది.జగిత్యాల పట్టణానికి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక నిధులు మంజూరు చేయటం ఆనంద దాయకం జగిత్యాల పట్టణం జిల్లాకు గుండెకాయ వంటిది ముఖ్యమంత్రి కి జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాము. కుదింపుకు గురైన జగిత్యాల విస్తీర్ణం పెరిగేలా ధరూర్, తిప్పన్నపెట్, లింగం పెట్, హస్నాబాద్ మోతే, టిఆర్ నగర్, నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనిల్లోని శివారు ప్రాంతాలను సర్వే నంబర్ లను కలపడం వల్ల ప్రభుత్వ స్థలం కూడా పెరిగింది.రైతులకు నష్టం కాకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించి,భవిష్యత్ తరాలకు అనుగుణంగా విస్తరిస్తాం వచ్చే ఎన్నికల కోసం కాదు వచ్చే తరం గురించి పని చేయాలి.డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ వచ్చిన తర్వాత ఇబ్బందులు ఉంటే తెలపాలి. డ్రాఫ్ట్ ఒకే అయితే మాస్టర్ ప్లాన్ అమలు చేయడం జరుగుతుంది.యావర్ రోడ్డు విస్తరణ కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంది. విస్తరణకు తన వంతుగా కృషి చేస్తా అన్నారు జగిత్యాల పట్టణ అభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యం సహకారం ఉండాలి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా అసాధ్యం అనుకున్న పనులకు ప్రజలు అధికారులు మంత్రులు ముఖ్య మంత్రి సహకారం తో సాధ్యం చేయటం జరిగింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లతో కలిసి జగిత్యాల అభివృద్ధి జిల్లా కేంద్రం గా మూడు జాతీయ రహదారులు మంజూరు అయ్యాయి. పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. రోళ్లవాగు కూడా చివరి దశలో ఉంది.డ్రైనేజీ రోడ్లు కరెంట్ వసతుల కల్పన కు అత్యంత ప్రాధాన్యత రూ. 140 కోట్ల తో జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాదిలోగా పూర్తి అవుతాయి ప్రభుత్వ స్థలాలు ఎవరూ అక్రమించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ కు అడ్లూరి లక్ష్మణ్ లకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ నాయకులు బాలే శంకర్, డిష్ జగన్, కుసరి అనిల్, చెట్పల్లి సుధాకర్ గుర్రం రాము, చందా పృథ్వీ, పిట్ట ధర్మరాజు, జంబర్తి రాజ్ కుమార్ ఆరుముల్ల పవన్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, పోతునుక మహేష్,యంఏ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల,మెట్ పల్లి మున్సిపాలిటీలకు మంజూరు అయిన 37.40 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులే

**కోరుట్ల అక్టోబర్ 28 ప్రజాజ్యోతి:**

భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణశాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ (యుఐడిఎఫ్) ద్వారా టైర్ -3 మున్సిపాలిటీలైన మన కోరుట్ల మరియు మెట్ పల్లి మున్సిపాలిటీలకు 37.40 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిన సందర్భంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ,కి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్,కి ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఫోటోల కి పాలాభిషేకం చేయడం జరిగింది భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, ఇందురి తిరుమల వాసు, సుధవేణి మహేష్,ఇందూరి సత్యం లు మాట్లాడుతూ గత రెండు రోజులుగా కాంగ్రెస్ మరియు బి.ఆర్.ఎస్ నాయకులు కోరుట్ల మున్సిపల్ కు మంజూరు అయిన నిధులు తమ పార్టీ నేతలే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించినరానీ గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. ఈ నిధులు పూర్తిగా కేంద్రం నుండి వచ్చినవే అని తెలిపారు. కేంద్రం లో కోరుట్ల నాయకుడు లీడర్ ధర్మపురి అరవింద్ ఉన్నారని కేంద్ర నిధులు అడగకుండానే కోరుట్ల పట్టణానికి వస్తాయని అడగందే అమ్మ అయినా అన్నం పెట్టదు కానీ మా నాయకుడు ధర్మపురి అరవింద్ అడగకుండానే కోరుట్ల కు నవోదయ విద్యాలయాము, నియోజకవర్గములో కేంద్రీయ విద్యాలయం తీసుకొచ్చారని అన్నారు.కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధుల విషయంలో నిలదీయాలని అలాగే కేంద్రం ఇచ్చిన ఈ 37 కోట్ల 40 లక్షలు పట్టణంలో అన్ని వార్డులకు పారదర్శకతతో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్,సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాసరావు, గిన్నెల శ్రీకాంత్, పోతుగంటి శ్రీనివాస్ పెండెం గణేష్, ఓబిసి మోర్చా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఊరుమండ్ల చరణ్,ఉపాధ్యక్షులు అక్కినపల్లి వెంకటరమణ తోట రాజేశం, ఒళ్ళుజి నగేష్, మైదం సత్యనారాయణ, ఉప్పులూటి రాఘవులు,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సడిగే మహేష్,జక్కుల ప్రవీణ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి,ఓం ప్రకాష్, నేమురి విజయ్,రాదారపు సత్యనారాయణ,గోనె రాజారాం, తోట రాజేశం, బీజేవైఎం అధ్యక్షులు కలాల సాయిచంద్, తోట దుర్గప్రసాద్, బీజేవైఎం ఉపాధ్యక్షులు ధమ్మ సంతోష్,పంబల అజయ్, బల్క ప్రేమ్ సాగర్, మరియు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

